తెలుగు దినపత్రిక

డైలీ రిపోర్ట్

DAILY REPORT

ఎడిటర్: బక్క రవీందర్

శుక్రవారం 09, ఆగస్టు 2024

బంగ్లాదేశ్ పాలనా బాధ్యతలు చేపట్టిన నోబెల్ గ్రహీత మహ్మద్ యూనస్

3లో

సమస్య ఏదైనా

దాని వెనుక ఎవరున్నా....
నిజాన్ని నిభయంగా చూపిస్తాం
మీకు తెలిసిన ప్రజల సమస్యలు
మాకు తెలియజేయండి.
ఇండిపెండెంట్ జర్నలిజానికి
వేదిక.. మీ డైలీ రిపోర్ట్
ఫోన్ నెంబర్
8501919707

ఈ నెల 10న వయనాడ్‌కు ప్రధాని మోడీ

వయనాడ్: కొండ చరియలు విరిగిపడిన ప్రాంతాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ఆగస్టు 10న సందర్శిస్తారని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ గురువారం తెలిపారు. బాధితుల పునరావాసం కోసం కేంద్ర సహాయాన్ని సమకూర్చే విషయంలో ప్రధాని మోడీ సానుకూల వైఖరి తీసుకుంటారని ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు. వయనాడ్ దుర్ఘటనను జాతీయ విపత్తుగా పరిగణిం చాలని రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థిస్తున్న

మిగతా 2లో

జపాన్‌లో భారీ భూకంపం.. సునామీ హెచ్చరిక జారీ

2లో

కేజ్రీవాల్ కస్టడీ ఆగస్టు 20 వరకు పొడిగింపు

2లో

లోక్‌సభలో వక్ఫ్ బిల్లు.. హోరెత్తిన నిరసన

- లోక్ సభలో వాడివేడిగా చర్చ.. వ్యతిరేకించిన విపక్షాలు
- బిల్లుకు మద్దతు ఇచ్చిన టిడిపి.జెడియు
- బిల్లుపై ఎంఐఎం ఆగ్రహం
- జెపిసికి పంపాలని డిమాండ్

ఢిల్లీ: దేశంలో వక్ఫ్ చట్టాల సవరణలకు సంబంధించిన కీలక బిల్లును కేంద్ర ప్రభుత్వం గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. కేంద్ర మైనార్టీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజూ వక్ఫ్ (సవరణల) బిల్లును, దీనితో పాటు ముసల్మాన్ వక్ఫ్ (ఉపసంహరణ) బిల్లు 2024ను సభ ముందుంచారు. వక్ఫ్ బిల్లులోని ఉద్దేశాలపై ప్రతిపక్ష పార్టీల నుంచి అభ్యంతరాలు వ్యక్తం కావడంతో దీనిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ స్క్రూటినికి పంపిస్తున్నట్లు మంత్రి సభకు తెలిపారు. వక్ఫ్‌చట్టం పరిధిలో ఇప్పుడు నిర్వహణలో ఉన్న పలు వక్ఫ్‌బోర్డుల్లోని అధికారిక నిర్వహణ క్రమాన్ని సరిదిద్దడం, పాలక మండలిలో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించడం వంటి కీలక ప్రతిపాదనలు ఈ బిల్లులో ఉన్నాయని వెల్లడి కావడంతో , ఇది ముందుగానే వివాదాస్పదం అయింది. ముస్లింల మతపరమైన వ్యవస్థలలో ప్రభుత్వ అనుచిత జోక్యం అవుతుందని ముస్లిం మతపెద్దలు, కొన్ని ప్రతిపక్ష పార్టీలూ విమర్శించాయి. బిల్లులోని అంశాలు తీవ్రస్థాయి పరిణామాలకే దారితీస్తాయని ఘాటైన హెచ్చరికలు కూడా వెలువడ్డాయి. అయితే ప్రభుత్వం ఏ మతపరమైన సంస్థల అంతర్గత వ్యవహారాల్లోనూ కలుగచేసుకోవడం లేదని,చేసుకోబోదని బిల్లు సమర్పణ దశలో మంత్రి రిజిజూ స్పష్టం చేశారు. చట్టంలో వాస్తవిక అంశాలకు ఇంతకు ముందటి కాంగ్రెస్ ప్రభుత్వాలు సరైన విధంగా ప్రస్తావనలు తేకపోవడం వల్లనే ఇప్పుడు సవరణలు తీసుకువస్తున్నామని మంత్రి వివరణ ఇచ్చుకున్నారు. మంత్రి సభలో బిల్లు ప్రవేశపెట్టగానే కాంగ్రెస్ సారథ్యంలో ప్రతిపక్షాలు అన్ని కూడా

మిగతా 2లో

హైదరాబాద్ మహానగరం సిగలో మరో మణిహారం..!

- హైదరాబాద్‌లో చార్లెస్ స్వాబ్ కంపెనీ
- సక్సెస్‌ఫుల్‌గా సాగుతున్న సీఎం రేవంత్ రెడ్డి టీమ్ అమెరికా టూర్
- వివింట్ ఫార్మా రూ. 400 కోట్ల పెట్టుబడి
- తెలంగాణ జీనోమ్ వ్యాలీలో ఇంజెక్టబుల్స్ కేంద్రం
- వేయి మందికి ఉద్యోగ అవకాశాలు..
- అభివృద్ధి సెంటర్ ఏర్పాటుకు అంగీకారం
- మహాత్మాగాంధీకి నివాళి



డల్లాస్: తెలంగాణలో పెట్టుబడులకు పేరొందిన కంపెనీలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. పెట్టుబడుల సమీకరణ లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి బృందం వివిధ కంపెనీల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో సంప్రదింపులు జరుపుతోంది. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో అత్యాధునిక ఇంజెక్టబుల్స్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి వివింట్ ఫార్మా కంపెనీ నేడు ముందుకొచ్చింది. రూ.400 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయబోయే ఈ కంపెనీ దాదాపు వెయ్యి మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ , ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలోని ప్రతినిధి బృందం వివింట్ కంపెనీ ప్రతినిధుల మధ్య జరిగిన చర్చల అనంతరం పెట్టుబడులకు సంబంధించి కీలక ప్రకటన చేశారు. ప్రస్తుతం జీనోమ్ వ్యాలీలో వివింట్ కంపెనీ ఆర్ అండ్ డీ కేంద్రం ఉంది. సుమారు రూ. 70 కోట్లతో నెలకొల్పిన ఈ సదుపాయాలతో పాటు అంతర్జాతీయ మార్కెట్‌లో విస్తరించేందుకు కంపెనీ ప్రణాళికలు రూపొందించింది. అందులో భాగంగా హైదరాబాద్ లో తన మొదటి తయారీ కర్మాగారాన్ని స్థాపించనుంది.

జీనోమ్ వ్యాలీలో పెట్టుబడులకు వివింట్ ఫార్మా ముందుకు రావటంపై ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. లైఫ్ సైన్సెస్ రంగంలో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని చెప్పారు. తెలంగాణలో అన్ని పరిశ్రమలకు అనుకూల వాతావరణం ఉందని, జీనోమ్ వ్యాలీ ఔషధ కంపెనీలను తప్పకుండా ఆకర్షిస్తుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగంలో ప్రపంచంలో పేరొందిన చార్లెస్ స్వాబ్ కంపెనీ హైదరాబాద్ లో టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. భారత్లోనే ఈ కంపెనీ నెలకొల్పే మొదటి సెంటర్ ఇదే కావటం విశేషం.డల్లాస్ లో ముఖ్యమంత్రి , మంత్రి శ్రీధర్ బాబు లు ఛార్లెస్ స్వాబ్ కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ లు డెన్నిస్ హెూవార్డ్ , రామ బొక్కా రథ్యంలో ప్రతినిధులు చర్చలు జరిపారు.

ఈ సందర్భంగా టెక్నాలజీ అండ్ డెవెలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుపై కీలక నిర్ణయాన్ని వెల్లడించారు. హైదరాబాద్‌లో ఈ కేంద్రం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందని రేవంత్ రెడ్డి ఇచ్చారు. కంపెనీ కార్యకలాపాలను వేగవంతం చేసేందుకు అవసరమైన మార్గదర్శనం చేస్తామని చెప్పారు. తమ కంపెనీ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన

మిగతా 2లో

త్యాగధనులకే పదవులు! పొలిట్ బ్యూరోలో తీర్మానం..

- డీలిమిటేషన్‌లో అన్యాయం: సోమిరెడ్డి
- విశాఖ ఎమ్మెల్సీ అభ్యర్థిపై చర్చ..!!
- బుద్ధదేవ్ భట్టాచార్య మృతి బాధాకరం: చంద్రబాబు

అమరావతి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన టీడీపీ పోలిట్ బ్యూరో పార్టీ సమావేశం గురువారం నాడు మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, టీడీపీ నేతలకు చంద్రబాబు పలు కీలక విషయాలపై దిశానిర్దేశం చేశారు. తెలంగాణ రాష్ట్రం నుండి పోలిట్ బ్యూరో సభ్యులు షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు హాజరయ్యారు.రెండున్నర గంటలపాటు ఈ సమావేశం సాగింది. నామినేటెడ్ పదవులపై చంద్రబాబు చర్చించారు. వీలైనంత త్వరగా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంప్రారంభించే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. నామినేటెడ్ పదవులపై సుదీర్ఘంగా చర్చించారు. గత ఎన్నికలలో ఎమ్మెల్యే సీట్లు దక్కని వారికి, పొత్తులో భాగంగా ఎన్నికలలో పోటీ చేయలేని వారికి ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.. అలాగే పార్టీలో నమ్ముకున్న వారికి న్యాయం చేయాలని పలువురు చేయాలని కొందరు సూచించారు.ఇక పార్టీ సభ్యత్వ నమోదు, సంస్థాగత నిర్మాణంపైనా చర్చించారు.. విశాఖ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఉపఎన్నిక అభ్యర్థిని ఈ భేటీలో ఖరారుపై కూడా సమావేశంలో నేతల అభిప్రాయాలను చంద్రబాబు సేకరించారు.. జిల్లా యూనిట్‌గా ఎస్సీ వర్గీకరణ చేపట్టడంతో పాటు జన్మభూమి-2ను అతి త్వరగా ప్రారంభించాలని నిర్ణయించారు. అలాగే రాష్ట్రంలో పేదరిక నిర్మూలనపై విస్తృతంగా చర్చించారు. పొలిట్ బ్యూరో సమవేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలను మీడియాకు మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. దక్షిణ భారతదేశంలో జనాభా నిష్పత్తి రోజురోజుకూ తగ్గుతుంది. జనాభా నిష్పత్తి తగ్గడంతో కేంద్రం నుంచి వచ్చే నిధులు సైతం తగ్గుతాయి. తెలంగాణలో టీడీపీ పార్టీ బలోపేతంపై దృష్టి సారించాలి. పార్టీ సభ్యత్వ

మిగతా 2లో

మొన్న మేడిగడ్డ, నేడు సుంకిశాల ఆ పాపం బిఆర్ఎస్ దే

- ఉప ముఖ్యమంత్రి భట్టి

హైదరాబాద్: హైదరాబాద్ బీ మేడిగడ్డ ప్రాజెక్టుతో పాటు సుంకిశాల పాపం బీఆర్ఎస్‌దేనని తెలంగాణ ఉప: ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు. ఆ నెపం వేరొకరి మీద వేయడం దారుణమని మండిపడ్డారు.బీఆర్ఎస్ హయాం నాటి ప్రాజెక్టు డిజైన్లు లోపభూయిష్టంగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. నాసిరకమైన కట్టడం, డిజైన్ లోపం కారణంగానే 2021లో బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిందని తెలిపారు.కూలే గోడలు కట్టించి మరొకరిపై బురద జల్లేందుకు యత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ తప్పిదాలు, పాపాలను మరొకరిపై రుద్దేందుకు యత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. 2021లో చేపట్టిన సుంకిశాల ప్రాజెక్టు గోడ కూలిందని, సాగర్‌లో నీళ్లు వచ్చినందునే గోడ కూలిందని ఆరోపిస్తున్నారని భట్టి తెలిపారు.బీఆర్ఎస్ హయాంలోనే సుంకిశాల ప్రాజెక్టు చేపట్టారని విక్రమార్క తెలిపారు. హైదరాబాద్‌లోని టీజీ ఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో వర్షాల దృష్ట్యా చేపట్టాల్సిన చర్యలపై డిప్యూటీ సీఎం : సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.

సుంకిశాల ప్రాజెక్టు బీఆర్ఎస్ హయాంలోనే చేపట్టారు. సాగర్‌లో నీళ్లు వచ్చినందునే గోడ కూలిందని ఆరోపిస్తున్నారు. నీళ్ల కోసమే కదా సాగర్ కట్టింది. గత ప్రభుత్వ ప్రాజెక్టు డిజైన్లు ఎంత లోపభూయిష్టంగా ఉన్నాయో దీని ద్వారా అర్థమవుతోందన్నారు . మీ(బీఆర్ఎస్) కట్టడాలు, మీ పాలన ఏ రకంగా ఉందో స్పష్టంగా అర్థమవుతోంది. సుంకిశాల ప్రాజెక్టు మేం కట్టింది కాదు, మా హయాంలో చేపట్టిన ప్రాజెక్టు కాదు. మేడిగడ్డతో

మిగతా 2లో

కాంగ్రెస్ హయాంలో పంచాయతీలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి : హరీశ్‌రావు

హైదరాబాద్: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో గ్రామ పంచాయతీలు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయని బిఆర్ఎస్ ఎంఎల్ఎ, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆరోపించారు. పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో పారిశుద్ధ్య నిర్వహణ కష్టంగా మారిందని తాము చెబుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఉలిక్కి పడుతుందని ఆక్షేపించారు. తాము పదేపదే అబద్ధం చెబుతున్నామని మంత్రి సీతక్క అంటున్నారని, అసలు ఏది అబద్ధం..? అని ప్రశ్నించారు. ప్రభుత్వం 9వ నెలలోకి అడుగుపెడుతున్నా గ్రామ పంచాయతీలకు ఇప్పటికి 9 పైసలు కూడా చెల్లించలేదనేది అబద్ధమా..? అని నిలదీశారు. ఈ మేరకు హరీశ్‌రావు గురువారం ఒక ప్రకటన

మిగతా 2లో

మాజీ సిఎస్ సోమేశ్ కుమార్‌కు సిఐడి నోటీసులు

2

సిద్ధరామయ్య, శివకుమార్‌కు కోర్టు సమన్లు

కర్నాటక : కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీని నేషనల్ హెరాల్డ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ పదేపదే ప్రశ్నించడాన్ని నిరసిస్తూ రెండేళ్ల క్రితం జగిరిన నిరసన ప్రదర్శనలో పాల్గొనడానికి సంబంధించిన కేసులో ఆగస్టు 29న తమ ఎదుట వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశిస్తూ కర్నాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్‌కు బెంగళూరు కోర్టు గురువారం సమన్లు జారీచేసింది. నేషనల్ హెరాల్డ్ కేసులో రాహుల్ గాంధీని ఇడి అనవరంగా వేధించడాన్ని వ్యతిరేకిస్తూ 2022 జూన్‌లో కర్నాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఒక నిరసన ప్రదర్శన నిర్వహించింది. నిషేధాజ్ఞలను ధిక్కరిస్తూ సిద్దరామయ్య, శివకుమార్‌తోసహా పలువురు కాంగ్రెస్ నాయకులు ఈ నిరసనలో పాల్గొన్నారు. ఇందుకు సంబంధించి విల్సన్ గార్డెన్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ నిరసన శాంతి భద్రతలకు విఘాతం కల్పించిందని, అధికారుల నుంచి ముందస్తు అనుమతి లేకుండా దీన్ని నిర్వహించారని పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే శివాజీనగర్ పోలీసు స్టేషన్‌లో కూడా నమోదైన ఇదే రకమైన కేసును కర్నాటక హైకోర్టు తరువాత కొట్టివేసింది.

లోక్‌సభలో వక్ఫ్ బిల్లు.. హోరెత్తిన నిరసన

నిరసన వ్యక్తం చేశాయి. దీనితో సభలో గందరగోళం చెలరేగింది. ఇప్పటి బిల్లు చట్టం అయితే రాష్ట్రాల వక్ఫ్‌బోర్డుల సంబంధిత పలు అంశాల ప్రక్షాళన జరుగుతుంది. ప్రత్యేకించి ఈ బోర్డుల పరిధిలో ఉండే ఆస్తులు, ఆక్రమణల తొలిగింపునకు , రిజిస్ట్రేషన్లకు సంబంధించిన వ్యవహారాలలో పలు రకాల సవరణలకు వీలేర్పడుతుంది. ఇది సక్రమమే అవుతుందని మంత్రి సమర్థించారు. అయితే సవరణల వెనుక పలు రకాల దురుద్దేశాలు ఉన్నాయని, మతపరమైన సంస్థలలో జోక్యానికి ఇది రాదారి అవుతుందని కాంగ్రెస్ ఇతర పార్టీలు మండిపడ్డాయి. ఈ దశలోనే కేంద్ర మంత్రి కలుగచేసుకుని ప్రతిపక్షాలకు అభ్యంతరాలు ఉన్నట్లు తెలుస్తున్నందున దీనిని పార్లమెంటరీ కమిటీకి పంపిస్తామని ప్రకటించారు.చట్టంలో కీలక సవరణలు అవసరం అని, అయితే ప్రతిపక్షాలు తమ అభ్యంతరాలతో ముస్లింలను పక్కదోవ పట్టిస్తున్నాయని హోం మంత్రి అమిత్ షా విమర్శించారు. ప్రస్తుత చట్టంలో పలు లోపాలు ఉన్నందున , నిజానికి వాస్తవికంగా ఈ చట్టంతో అసలు ఉద్దేశాలు నెరవేరే సూచనలే లేవని తెలిపారు. వక్ఫ్‌చట్టం 1995లో అమలులోకి వచ్చిందని, దీనితో ఇంకా సంబంధిత ముసల్మాన్ వక్ఫ్ చట్టం 1923 ఎందుకు? అని , దీనికి కాలం చెల్లినట్లే అవుతుందని హోం మంత్రి తెలిపారు. ఏదో విధంగా తమ ప్రయోజనాలను నెరవేర్చుకోవడమే ప్రతిపక్షాల ఉద్దేశం అందుకే ముస్లిం వర్గాల నుంచి వ్యతిరేకతను తీసుకువచ్చేందుకు యత్నిస్తున్నాయని విమర్శించారు. ఇప్పుడు వక్ఫ్‌చట్టానికి చేసే సవరణల క్రమంలో ఇకపై రాబోయే చట్టాన్ని సమీకృత వక్ఫ్ నిర్వహణ, సాధికారికత , సమర్థత , అభివృద్ధి చట్టం 1995గా పిలుస్తారు.మైనార్టీల మంత్రి బిల్లును తీసుకురావడంతో ప్రతిపక్షాలు దీనికి వ్యతిరేకంగా నోటీసుకు సిద్ధం అయ్యాయి. దేశంలోని రాజ్యాంగం, సమాఖ్యవాదంపై ఇది నేరుగా దాడికి ఉద్దేశించిందని ప్రతిపక్షాలు విమర్శించాయి. దీనిపై రిజిజూ వ్యతిరేకత తెలిపారు. ఇప్పటి వక్ఫ్‌చట్టం సవరణ కావాలని కోరింది ఇంతకు ముందటి జెపిసినే అని మంత్రి సభకు తెలిపారు. ఇప్పుడు ప్రతిపక్షాలు చేస్తున్నది కేవలం రాజకీయం అని విమర్శించారు. పలు సార్లు తనతో ఎంపిలు అంతరంగికంగా వక్ఫ్‌బోర్డులు ఇప్పుడు మాఫియాల పరిధిలో ఉన్నాయని చెప్పారని , మరి ఎందుకు వ్యతిరేకిస్తున్నారని ప్రశ్నించారు. బిల్లును రెండో అతి పెద్ద ప్రతిపక్షం సమాజ్‌వాది పార్టీ తీవ్రంగా వ్యతిరేకించింది. బిజెపి మిత్రపక్షం జెడియు తరఫున కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ బిల్లును సమర్థించారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఈ బిల్లులో పలు ప్రతిపాదనలపై విపక్షాల అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. దీని ద్వారా వక్ఫ్ పాలకవర్గాల్లో మరింత పారదర్శకత, జవాబుదారీతనం పెంచుతూ పాలనలో మహిళల భాగస్వామ్యం తప్పనిసరి చేయనున్నారు. ఈ మేరకు 1995 నాటి వక్ఫ్ చట్టంలో దాదాపు 40 సవరణలు చోటుచేసుకోనున్నాయి. ముస్లిం సమాజం నుంచి వస్తున్న డిమాండ్ల మేరకే ఈ మార్పులు చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెప్పాయి. కొత్త బిల్లు అమలులోకి వస్తే జిల్లా కలెక్టర్లు రూపొందించిన వాస్తవ అంచనా విలువల మేర వక్ఫ్ బోర్డులు తమ ఆస్తులను తప్పనిసరిగా నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. . దీనిపై లోక్‌సభలో వాడివేడి చర్చ సాగింది.. బిజెపి సర్కారు ఎప్పట్నుంచో ఈ సవరణల గురించి ఆలోచిస్తోందని, ఇది సరైన నిర్ణయం కాదని ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఇదివరకే ఈ బిల్లును వ్యతిరేకించింది. ఈ బిల్లును తాజాగా విపక్షం తీవ్రంగా వ్యతిరేకించింది. రాజ్యాంగ విరుద్ధం అంటూ ఖండించింది.

కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ మాట్లాడుతూ..” ఈ బిల్లు దారుణం. రాజ్యాంగ స్ఫూర్తిపై దాడి. ఇది మతపరమైన విభజనను సృష్టిస్తుంది” అని విమర్శించారు. ఈ సవరణ బిల్లును భాజపా మిత్రపక్షం జేడీయూ, టిడిపి సమర్థించింది.కాగా.వక్ఫ్ బిల్లుకు కేంద్ర మంత్రి లాలన్ సింగ్ మద్దతు తెలిపారు. ఈ బిల్లు ముస్లింలకు వ్యతిరేకం కాదని లాలన్ సింగ్ తెలిపారు. “ఏదైనా సంస్థ నిరంకుశంగా మారినప్పుడు.. దానిని నియంత్రించడానికి, పారదర్శకత కోసం ప్రభుత్వం చట్టాలను చేస్తుంది. వక్ఫ్ బోర్డులో పారదర్శకత ఉండాలి. పారదర్శకత కోసమే ఈ బిల్లును తీసుకువచ్చాం.” అని స్పష్టం చేశారు.యూపీలోని రాంపూర్ లోక్‌సభ స్థానం నుంచి ఎస్పీ ఎంపీ మొహిబుల్లా మాట్లాడుతూ.. ఈ బిల్లు ముస్లింలను లక్ష్యంగా చేసుకోబోతోందని అన్నారు. వక్ఫ్ ఆస్తుల బోర్డులో హిందూ సోదరులను చేర్చాల్సిన అవసరం ఏముందన్నారు. హిందువులు, ముస్లింలు లేదా ఏ మతానికి చెందిన వారైనా తమ సంస్థలను నిర్వహించుకునే హక్కు ఉందన్నారు. ఈ బిల్లు తీసుకురావడం ద్వారా మనమే రాజ్యాంగాన్ని తుంగలో తొక్కేందుకు ప్రయత్నిస్తున్నామని మండిపడ్డారు. అలాగే ఈ బిల్లును జాయింట్ పార్లమెంట్ కమిటికి పంపాలని డిఎంకె నేత కనిమోళి, ఇతర విపక్ష నేతలు కేంద్రాన్ని కోరారు.. దీంతో ఈ బిల్లును పరిశీలన కోసం జెపిసికి పంపుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

త్యాగధనులకే పదవులు! పొలిట్ బ్యూరోలో తీర్మానం..

రుసుం రూ.100లతో ప్రారంభిస్తాం. సభ్యత్వం తీసుకున్న వారు ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి రూ.5 లక్షలు వచ్చే విధంగా పరిహారం ఇవ్వాలని నిర్ణయించారు. పేదరిక నిర్మూలనపై ప్రధానంగా చంద్రబాబు చర్చించారు. త్వరలో పేదరిక నిర్మూలనపై విధివిధానాలు రూపొందిస్తాం. విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నవారిని పేదరిక నిర్మూలన కార్యక్రమంలో భాగస్వాములుగా చేయాలని నిర్ణయం తీసుకున్నాం. ఎస్సీ వర్గీకరణకు జిల్లాను యూనిట్‌గా తీసుకుంటాం. జన్మభూమి కార్యక్రమాలు తిరిగి ప్రారంభించాలని చంద్రబాబు నిర్ణయించారు. జన్మభూమి2 గా ఈ కార్యక్రమానికి నామకరణం చేయాలని భావించారు. మొన్నటి ఏపీ సార్వత్రిక ఎన్నికల్లో సరిగ్గా దృష్టి పెడితే వైసీపీ గెలిచిన సీట్లలో మరో నాలుగు నుంచి ఐదు సీట్లు టీడీపీ గెలిచేది” అని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.పొలిట్ బ్యూరోలో ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత 55 రోజుల పాలనపై అధినేత చంద్రబాబు చర్చించారని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు.‘త్వరలో జన్మభూమి2 ప్రారంభం కాబోతుంది. జన్మభూమి -2 కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి. వర్షాలతో ప్రాజెక్టులన్ని నిండుకుండలా ఉన్నాయి. ప్రాజెక్టులు నిండటంతో మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ గుండె నీరు కారుతోంది. నామినేటెడ్ పోస్టులను అతి త్వరలో భర్తీ చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇసుకలో అక్రమాలు సహించబోనని అధినేత మరోసారి హెచ్చరించారు జనాభా నియంత్రణతో డీలిమిటేషన్‌లో దక్షిణ భారతదేశానికి అన్యాయం జరుగుతోంది. ఒక యూపీలో 140 పార్లమెంటు స్థానాలు వస్తే దక్షిణ భారతదేశంలో160 మాత్రమే ఉంటాయి. జనాభా తగ్గడంతో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు కూడా తగ్గిపోతాయి” అని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వెల్లడించారువిశాఖ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎవరనే దానిపై మంత్రులు, టీడీపీ ఎమ్మెల్యేలతో చంద్రబాబు మాట్లాడారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ తొలి పొలిట్ బ్యూరో సమావేశం ఇది. ఈ భేటీకి తెలంగాణ నుండి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు మంత్రులు నారా లోకేష్, కొల్లు రవీంద్ర, అచ్చెన్నాయుడు, పార్టీ సీనియర్ నేతలు వర్ల రామయ్య, యనమల రామకృష్ణుడు, నిమ్మకాయల చినరాజప్ప, బొండా ఉమామహేశ్వర రావు, పల్లా శ్రీనివాసరావు, కళా వెంకట్రావు తదితరులు హాజరయ్యారు. ఈ భేటీలో చంద్రబాబు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.. లికే బెంగాల్ మాజీ సీఎం బుద్ధదేవ్ భట్టాచార్య మరణం బాధాకరమని సీఎం చంద్రబాబు అన్నారు. ఐదు దశాబ్దాలకు పైగా ప్రజాసేవ పట్ల ఆయనకు ఉన్న అంకితభావం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. పశ్చిమ్ బెంగాల్ ఆధునిక చరిత్రను రూపొందించడంతో కీలకపాత్ర పోషించారని కొనియాడారు. భట్టాచార్య కుటుంబానికి, మద్దతుదారులకు సీఎం ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఈ నెల 10న వయనాడ్‌కు ప్రధాని మోడీ

విషయాన్ని విలేకరుల సమావేశంలో విజయన్ ప్రస్తావించారు. శనివారం జరగనున్న ప్రధాని పర్యటనలో సానుకూల పర్యటన రావచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనను పురస్కరించుకుని వయనాడ్ దుర్ఘటన తీవ్రతను అధ్యయనం చేసి నివేదిక సమర్పించేందుకు కేంద్ర హోం శాఖ 9 మంది సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేసిందని ఆయన చెప్పారు. కేంద్రం నుంచి సమగ్ర పునరావాస ప్యాకేజీ రావచ్చని ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు.

ఇప్పటి వరకు కేంద్రం నుంచి సహకారం, సహాయం అందుతున్నాయని ఆయన చెప్పారు. వయ నాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ప్రాంతాలలో లభించిన శరీర భాగాలు, గుర్తు తెలియని మృతదేహాలకు డిఎన్ఎ పరీక్షల ఫలితాలు వచ్చిన తర్వాతే మృతుల సంఖ్యపై కచ్చితమైన సమచారం లభించగలదని ఒక ప్రశ్నకు జవాబుగా ఆయన తెలిపారు.

మొన్న మేడిగడ్డ, నేడు సుంకిశాల

ఆ పాపం బిఆర్ఎస్ దే

పాటు సుంకిశాల పాపం మీ(బీఆర్ఎస్)కే చెందుతుందని వ్యాఖ్యానించారు. తెలంగాణలో పెట్టుబడులకు కార్పొరేట్ పరిశ్రమలు ముందుకు వస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ గ్లోబల్ సిటీగా ఎదుగుతోందన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి వ్యవస్థను ఏర్పాటు చేశామని తెలిపారు. విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే టోల్‌ఫ్రీ నంబర్ 1912కు తెలపాలని భట్టి సూచించారు. వర్షాకాలం దృష్ట్యా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించామని గుర్తు చేశారు. కంట్రోల్ రూమ్ ఫిర్యాదులు స్వీకరించి సమస్యలు పరిష్కరిస్తుందని చెప్పారు. మరోవైపు, పదోన్నతుల విషయంలో ఉద్యోగులతో చర్చించాలని ఆదేశించామని డిప్యూటీ సీఎం తెలిపారు.

మాజీ సిఎస్ సోమేశ్ కుమార్‌కు సిఐడి నోటీసులు

హైదరాబాద్: సిఐడి అధికారులు దూకుడు పెంచారు. జిఎస్‌టి కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకునే అవ కాశం కనిపిస్తోంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న మాజీ సిఎస్ సోమేశ్ కుమార్‌తో పాటు ఈ కేసుతో సంబంధం ఉన్న మరికొందరికి నోటీసులు ఇచ్చేందుకు సిఐడి అధికారులు సిద్ధమవు తున్నారు. కొద్ది రోజుల్లోనే వీరికి నోటీసులు అందించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. మొదట ఈ కేసు దర్యాప్తును హైదరాబాద్ సిసిఎస్ పోలీసులు చేపట్టారు. కేసు తీవ్రత దృష్ట్యా ప్రభుత్వం ఈ కేసును సిఐడికి అప్పగించింది. సిసిఎస్ నుంచి ఎఫ్ఐఆర్ ఆధారంగా కేసు నమోదు చేసిన సిఐడి అధికారులు దర్యాప్తును ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా సిఐడి అధికారులకు కీలక సమాచారం అందినట్లు తెలుస్తోంది.

ఈ సమాచారం మేరకే మాజీ సిఎస్ సోమేశ్ కుమార్ సహా నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న సర్వీస్ టాక్స్ అదనపు కమిషనర్ ఎస్‌వి కాశీ విశ్వేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ శివరామ ప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్ శోభన్ బాబు, ఫ్లియాంటో టెక్నాలజీస్ కంపెనీ నిర్వాహకులకు నోటీసులు అందించే ందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.స్పెషల్ ఇనిషియేటివ్స్ వాట్సాప్ గ్రూపు ద్వారా సోమేశ్ కుమార్ సర్వీస్ టాక్స్ అధికారులు విశ్వేశ్వరరావు, శివరామ ప్రసాద్, శోభన్ బాబులకు ఆదేశాలు ఇచ్చినట్లు సిఐడి అధికారులు ఆధారాలను సేకరించినట్లు చెబుతున్నారు. కమర్షియల్ టాక్స్ సెంట్రల్ కంప్యూటర్ వింగ్ జాయింట్ డైరెక్టర్ రవి కనూరి అందించిన ఆడిట్ రిపోర్ట్ ఆధారంగా దర్యాప్తును సిఐడి అధికారులు చేపట్టారు. ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ చెల్లింపుల్లో రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ సహా 75 కంపెనీలకు లబ్ధి చేసినట్లు ఆధారాలను సేకరించారు. ఈ కుంభకోణంతో ప్రభుత్వ ఖజానాకు సుమారు 1000 కోట్లకుపైగా నష్టం వాటిల్లినట్లు సిఐడి అధికారులు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు.

సిఐడి దర్యాప్తు ముమ్మరం అయితే కీలక అంశాలు వెలు గులోకి వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ కేసును సిఐడి అధికారులు ప్రత్యేకంగా తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు. తెలంగాణ ప్రభు త్వం కూడా ఈ కేసుపై సీరియస్ గానే దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ పెద్దలు ఈ కేసు విషయంలో ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసు కుంటున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

బంగ్లాదేశ్ ఘర్షణల్లో 232 మంది మృతి

షేక్ హసీనా ప్రభుత్వ పతనానంతరం సోమవారం నుంచి దేశవ్యాప్తంగా జరుగుతున్న హింసాకాండ, అల్లర్లలో 232 మంది హత్యకు గురైనట్లు గురువారం పత్రికా వార్తలు తెలిపాయి. జులై రెండవ వారంలో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ప్రారంభమైన నిరసనలలో మరణించిన వారితో కలుపుకుంటే ఇప్పటి వరకు 560 మంది పౌరులు మరణించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా యువత చేపట్టిన ఆందోళనలు తీవ్ర రూపం దాల్చడంతో ప్రధాని పదవికి రాజీనామా చేసి షేక్ హసీనా దేశం విడిచి వెళ్లిపోయారు. బుధవారం 21 మంది హత్యకు గురికాగా మంగళవారం 232 మంది మరణించారు. మంగళవారం కషింపూర్ హైసెక్యూరిటీ కారాగారం నుంచి 209 మంది ఖైదీలు పరారయ్యారు.పారి పోతున్న ఖైదీలను పట్టుకునే క్రమంలో కారాగార భద్రతా సిబ్బంది జరిపిన కాల్పులలో ముగ్గురు తీవ్రవాదులతోసహా ఆరుగురు మరణించారు. భద్రతా సిబ్బందిపై దాడులు జరుగుతున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో విధులలో చేరడానికి పోలీసులు నిరాకరిస్తున్నారు. దీంతో పోలీసు సిబ్బంది విధులలో చేరేందుకు వీలుగా ప్రజలు సహకరించాలని పోలీసు ప్రధాన కార్యాలయం విజ్ఞప్తి చేసింది. గత మూడు రోజులుగా రోడ్లపై ట్రాఫిక్ పోలీసులు ఎవరూ కనిపించడం లేదు. దీంతో విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తామే ట్రాఫిక్ నియంత్రణ చేపట్టారు. ఇలా ఉండగా దేశం విడిచి పారిపోవడానికి ప్రయత్నించిన ఆవామీ లీగ్‌కు చెందిన ఇద్దరు నాయకులను చువదంగలోని దర్శన ఐసిపి చెక్ పోస్టు వద్ద బార్డర్ గార్డ్ బంగ్లాదేశ్(సిసిబి) బుధవారం అదుపులోకి తీసుకుంది. భారత్‌లోకి చొరబడేందుకు ప్రయత్నించిన వారిద్దరినీ అదుపులోకి తీసుకున్న ప్రశ్నిస్తున్నారు.

హైదరాబాద్ మహానగరం సిగలో

మరో మణిహారం..!

మద్దతుకు కంపెనీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు ఛార్లెస్ స్క్వాబ్ తుది అనుమతుల కోసం వేచి చూస్తోంది. త్వరలోనే తమ ప్రతినిధి బృందాన్ని హైదరాబాద్‌కు పంపించనున్నట్లు తెలిపింది. ఈ కంపెనీ విస్తరణతో ఆర్థిక సేవల రంగంలోనూ హైదరాబాద్ ప్రపంచం దృష్టిని ఆకర్షించనుంది .డల్లాస్ చేరుకున్న రేవంత్ నేడు అక్కడ ఒక సెంటర్ లో ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల సమర్పించి నివాళులు అర్పించారు. ఆయన మంత్రివర్గ సహచరులు .శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది ఒప్పందాలు కుదుర్చుకున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. ముఖ్యమంత్రితోపాటు రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు ఈ పర్యటనలో పాల్గొంటున్నారు. అమెరికాలో అధికారిక పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి వరస భేటీలు నిర్వహిస్తూ బిజీబిజీగా గడుపుతున్నారు. ఇప్పటి వరకు రాష్ట్రప్రభుత్వం మొత్తం 8 కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. ఒప్పందాలు చేసుకున్న కంపెనీల్లో కాగ్నిజెంట్, వాల్ఫ్, ఆర్సీసీఎం, స్వచ్ఛ్ బయో,తెలంగాణలో పెట్టుబడులే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన సక్సెస్‌ఫుల్‌గా కొనసాగుతోంది. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది ఒప్పందాలు కుదుర్చుకున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు ఈ పర్యటనలో పాల్గొంటున్నారు.అమెరికాలో అధికారిక పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి వరస భేటీలు నిర్వహిస్తూ బిజీబిజీగా గడుపుతున్నారు. ఇప్పటి వరకు రాష్ట్రప్రభుత్వం మొత్తం 8 కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. ఒప్పందాలు చేసుకున్న కంపెనీల్లో కాగ్నిజెంట్, వాల్ఫ్, ఆర్సీసీఎం, స్వచ్ఛ్ బయో, ట్రైజెన్, హెల్త్, కార్నింగ్, వివింట్, స్క్వాబ్ ఉన్నాయి. డల్లాస్‌లో సీఎం బృందంతో జరిపిన చర్చలలో హైదరాబాద్‌లో టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు చార్లెస్ స్క్వాబ్ కంపెనీ ముందుకొచ్చింది. ఫైనాన్షియల్ సర్వీసెస్‌లో ప్రపంచంలో చార్లెస్ స్క్వాబ్ పేరొందిన సంస్థ. హైదరాబాద్‌లో టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు ఈ కంపెనీ ఆసక్తి చూపుతున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. భారత్‌లోనే ఈ కంపెనీ నెలకొల్పే మొదటి సెంటర్ ఇదే కావటం విశేషం.హైదరాబాద్‌లో ఈ కంపెనీ యూనిట్ ఏర్పాటుకు ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కంపెనీ కార్యకలాపాలను వేగవంతం చేసేందుకు అవసరమైన మార్గదర్శనం చేస్తామన్నారు. త్వరలోనే ఈ కంపెనీ ప్రతినిధులు హైదరాబాద్ వస్తారని సీఎం ప్రకటించారు. పెట్టుబడులకు సంబంధించి ప్రభుత్వంపై వస్తున్న విమర్శలను రాష్ట్ర ఐటీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ ఖండించారు. కంపెనీలతో అన్ని విషయాలు పరిశీలించిన తర్వాతే సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.డాలస్‌లో పెట్టుబడుల సమావేశాలు ముగించుఉన్న తెలంగాణ సీఎం బృందం శాన్‌ఫ్రాన్సిస్కోకు చేరుకుంది. ఇక్కడ ఆపిల్ సంస్థ హెడ్ క్వార్టర్స్‌ను సీఎం రేవంత్ రెడ్డి సందర్శిస్తారు. అనంతరం పలు కంపెనీల సీఈవోలతో సీఎం రేవంత్ రెడ్డి బృందం సమావేశమై పెట్టుబడులపై చర్చించనుంది.

జపాన్‌లో భారీ భూకంపం..

సునామీ హెచ్చరిక జారీ

జపాన్: దక్షిణ తీర ప్రాంతంలో క్యుషు ద్వీపం సమీపంలో గురువారం భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దాని తీవ్రత 7.1 గా నమోదైందని జపాన్ వాతావరణ సంస్థ వెల్లడించింది. 30 కి.మీ లోతులో భూకంప కేంద్రం నమోదు కావడంతో అధికారులు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. క్యుషు ద్వీపం లోని నిచినాన్, మియాజాకి సమీపంలోని కొన్ని ప్రాంతాలపై భూకంపం ప్రభావం తీవ్రంగా కనిపించింది.సముద్ర అలలు 1.6 అడుగుల ఎత్తులో ఎగసిపడినట్టు చీఫ్ క్యాబినెట్ సెక్రటరీ వెల్లడించారు. క్యుషు, షికోకు ప్రాంతం లోని న్యూక్లియర్ రియాక్టర్లు సురక్షితంగానే ఉన్నాయని న్యూక్లియర్ రెగ్యులేషన్ అథారిటీ వెల్లడించింది. 2011లో భూకంపంతోపాటు సునామీ సంభవించి పుకుషిమా అణుకేంద్రం దెబ్బతింది. అప్పటి నుంచి ఎప్పుడైనా ప్రకృతి వైపరీత్యం సంభవించినప్పుడు ఈ న్యూక్లియర్ ప్లాంట్స్ భద్రత గురించి ఆందోళన చెందడం పరిపాటిగా వస్తోంది. ఈ ఏడాది మొదటి రోజే జపాన్‌లో భూకంపం సంభవించి 200 మందికి పైగా మృతి చెందిన సంగతి తెలిసిందే.

కేజ్రీవాల్ కస్టడీ ఆగస్టు 20 వరకు పొడిగింపు

ఎక్సైజ్ పాలసీ కుంభకోణానికి సంబంధించి సిబిఐ నమోదు చేసిన అవినీతి కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జుడిషియల్ కస్టడీని ఆగస్టు 20 వరకు ఢిల్లీ కోర్టు గురువారం పొడిగించింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేజ్రీవాల్‌ను కోర్టులో హాజరుపరచగా ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా కస్టడీని పొడిగించారు. ఈ కేసులో కేజ్రీవాల్‌పై సిబిఐ దాఖలు చేసిన అదనపు చార్జిషీట్‌ను ఆగస్టు 12న కోర్టు పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది. జూన్ 26న తీహార్ జైలులో కేజ్రీవాల్‌ను సిబిఐ అరెస్టు చేసింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నమోదు చేసిన మనీ లాండరింగ్ కేసులో మార్చి 21న కేజ్రీవాల్ అరెస్టయి తీహార్ జైలులో ఉన్నారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

- హర్షిత డెవలపర్స్

వెంచర్లో పనిచేస్తుండగా ఘటన

సంగారెడ్డి ఆగస్టు 08(డ్రైలీ రిపోర్ట్) : సంగారెడ్డి జిల్లా సదాశివ పేట్ మండలం నంది కంది గ్రామ శివారులో ఉన్న హర్షిత డెవలప్మెంట్ వెంచర్లో బోయిని కుమార్(40) విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే హర్షిత డెవలపర్స్ వెంచర్లో రోజు వారి పనిలో భాగంగా పనిచేస్తుండగా ఒక్కసారిగా విద్యుత్ షాక్ తగిలి మృతిచెందాడు. గమనించిన అతని వెంట పని చేస్తున్న తోటి కూలీలు అతని వెంటనే ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు . విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు .

కాంగ్రెస్ హయాంలో పంచాయతీలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి : హరీశ్‌రావు

విడుదల చేశారు. కేంద్రం నుంచి ఉపాధి హామీ, హెల్త్ మిషన్ వంటి పథకాల కింద వచ్చిన రూ.2,100 కోట్ల నిధులను గ్రామాలకు ఇవ్వకుండా దారి మళ్లించింది అబద్ధమా..? అని అడిగారు. 15వ ఆర్థిక సంఘం నుంచి వచ్చిన రూ. 500 కోట్ల రూపాయలు నిధులు గ్రామ పంచాయతీలకు ఇవ్వకుండా ఆపింది అబద్ధమా..? అని ప్రశ్నించారు.

గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధం ఆటకెక్కడం అబద్దమా..?. .గ్రామాల్లో పారిశుద్ధ లోపంతో డెంగీ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలడం అబద్దమా..?..8 నెలలుగా జెడ్‌పిటిసి, ఎంపిటిసిలను గౌరవ వేతనం ఇవ్వకపోవడం అబద్ధమా..? అని నిలదీశారు.మాజీ గ్రామ సర్పంచులు పెండింగ్ బిల్లుల కోసం ఛలో సచివాలయం పిలుపునిస్తే వారిని పోలీస్ స్టేషన్లలో నిర్బంధించారని మండిపడ్డారు.

బిఆర్ఎస్ హయాంలో గ్రామ పంచాయతీలకు నెలనెలా రూ. 275 కోట్లు, సంవత్సరానికి రూ. 3,300 కోట్ల నిధులు విడుదల చేసింది నిజం కాదా..? అని మంత్రి సీతక్కను అడిగారు. ఈ ప్రభుత్వం వాస్తవాలను అంగీకరించకుండా సమస్యలు పరిష్కరించకుండా ప్రతిపక్షాల గొంతు నొక్కాలనుకోవడం సరికాదని పేర్కొన్నారు.

ఈ ఎనిమిది నెలల కాంగ్రెస్ పాలనలో గ్రామాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయన్నది పచ్చి నిజం అని, ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని గ్రామ పంచాయతీలకు వెంటనే నిధులు విడుదల చేయాలని హరీశ్ రావు కోరారు.

సెల్ ఫోన్ పోగొట్టుకున్నారా.. CEIR పోర్టల్ నందు దరఖాస్తు చేయండి. జిల్లా ప్రజలకు ఎస్పీ సూచనలు..

నవరి-2024 నుండి CEIR పోర్టల్ నందు నమోదు చేయబడిన 941 మొబైల్స్ రికవరీ. బాధితులకు అందజేత..

సంగారెడ్డి ఆగస్టు08 (డ్రైలీ రిపోర్ట్) : సెల్ ఫోన్ల రికవరీ కోసం ఏర్పాటు చేసిన స్పెషల్ టీం ద్వారా సత్:ఫలితాలు కేవలం వారం రోజుల వ్యవధిలోనే 135 ఫోన్ల రికవరీ.. జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐ.పి.యస్. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయం సంగారెడ్డి నందు ఏర్పాటు చేసిన “మొబైల్ రికవరీ మేళ”లో జిల్లా ఎస్పీ శ్రీ చెన్నూరి రూపేష్ ఐ.పి.యస్. మాట్లాడుతూ.. దొంగిలించబడిన లేదా పోగొట్టుకున్న సెల్ ఫోన్ల రికవరీ కోసం గత వారం రోజుల క్రితం జిల్లాలో స్పెషల్ టీంను ఏర్పాటు చేసి, ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం జనవరి నుండి ఇప్పటి వరకు

శంకరపల్లి మునిసిపల్ అధ్యక్షులు బీర్ల సురేష్ అధ్యక్షతన, శంకరపల్లి వేదికగా ఈరోజు శంకరపల్లి మునిసిపల్ బిజెపి కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశం..

శంకర్పల్లి ఆగస్టు 08:(డైలీ రిపోర్ట్): ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ జాతీయ కౌన్సిలింగ్ సభ్యులు, రాష్ట్ర నాయకులు లచ్చగారి ప్రభాకర్ రెడ్డి విచ్చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్ కొలన్ ప్రతాప్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి తొండ రవి, మునిసిపల్ ఇంచార్జ్ వాసుదేవ్ కన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు జయరాం రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాజ్ కుమార్, కిసాన్ మోర్చా నాయకులు నర్సింహా రెడ్డి, వీరేందర్, సీనియర్ నాయకులు అనిశెట్టి సురేష్, కొతోళ్ల పాండు, గుంతల రాంరెడ్డి, దయాకర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా కో-కన్వీనర్ మధుమోహన్ రెడ్డి, బీజేవైఎం నాయకులు లోకేష్, బిసొల్లా వెంకటేష్, దేవా ప్రవీణ్, సతీష్ రెడ్డి, అజయ్ గౌడ్ పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహాల గురించి, పంద్రాగష్టు సందర్భంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం, రైతు రచ్చ బండ కార్యక్రమం అన్ని బూత్లలో నిర్వహించాలని, మునిసిపల్ లో ఉన్న సమస్యల గురించి చర్చించి, వాటీ పరిష్కారానికి పోరాడాలని సమావేశంలో తీర్మానించారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి: మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్

శంకర్పల్లి: ఆగస్టు 08:(డైలీ రిపోర్ట్): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వచ్ఛదనం - పచ్చదనం' కార్యక్రమంలో భాగంగా గురువారం శంకర్పల్లి జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి, కమిషనర్ శ్రీనివాస్, డా. రేవతి, నాయకులు తౌఫిక్, సర్తాజ్, వార్డు ఆఫీసర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

సి ఎస్ ఆర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి.

- 2023 - సంవత్సరం సిఎస్ఆర్ బకాయిలు రూ.160 కోట్లు పనులు ప్రారంభించాలి. - జిల్లాలోని ఐదు క్లస్టర్లలో పనులు వేగంగా పూర్తి చేయాలి.
- సి ఎస్ ఆర్ నిధులతో విద్య వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలి.
- పరిశ్రమల ప్రతినిధులు అధికారులతో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష.

సంగారెడ్డి ఆగస్టు 08(డైలీ రిపోర్ట్): జిల్లాలో సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు గురువారం కలెక్టరేట్లో జిల్లాలోని పరిశ్రమల ప్రత్యేకతలు అధికారులతో సీఎస్ఆర్ నిధుల వినియోగంపై సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల తీరు తెన్నెలపై జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2023-24 సంవత్సరానికి జిల్లాలో సిఎస్ఆర్ నిధులు రూ .160 కోట్లు బకాయిలు ఉన్నట్లు తెలిపారు. క్లస్టర్ అధికారులు తమ క్లస్టర్ పరిధిలోని పరిశ్రమల ప్రతినిధులు వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసి సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు వేగంగా పూర్తి అయ్యేలా చూడాలన్నారు . సి ఎస్ ఆర్ నిధులతో పరిశ్రమ ఉన్న ప్రాంతం తో పాటు జిల్లాలో ఆయా పరిశ్రమల యాజమాన్యాలు అభివృద్ధి పనులు చేపట్టేలా పరిశ్రమల ప్రతినిధులకు అవగాహన కల్పించాలన్నారు. అధికారులు, చూద్దాం లే అన్న ధోరణిని వీడి విద్యా, వైద్య సౌకర్యాల మెరుగు కోసం సి ఎస్ ఆర్ నిధులు ఖర్చు పెట్టేలా పరిశ్రమల ప్రతినిధులను చైతన్యపరచాలన్నారు. సిఎస్ఆర్ నిధులతో ప్రభుత్వ పాఠశాలల్లో, కేజీబీవీ పాఠశాలలో ఆరోగ్య కేంద్రాలు బాలబాలికల గురుకుల పాఠశాలలు కళాశాలలో ఆరోగ్య కేంద్రాలు కావలసిన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు సి ఎస్ ఆర్ పనులలో రెసిడెన్షియల్ పాఠశాలల ఆర్ సి ఓ లు వైద్యాధికారులు విద్యాశాఖ పరిశ్రమల శాఖ సంబంధిత అధికారులు సమన్వయంతో పనులను గుర్తించి వేగంగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన సమాజాభివృద్ధి పనులు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. జిల్లాలో ఐదు క్లస్టర్ లలో గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సిఎస్ఆర్ నిధుల పనులు ఇంకా పూర్తి కాలేవని పరిశ్రమల యాజమాన్యం చూద్దాంలే అని నిర్లక్ష్య ధోరణిని వీడాలని సూచించారు. జిల్లాలో అక్కడక్కడ యువత డ్రగ్స్ వరకు అలవాటు పడుతున్నట్లు తెలుస్తుందని యువత డ్రగ్స్ బారిన పడకుండా కాపాడుతాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఐదు క్లస్టర్ల అధికారులు పరిశ్రమల శాఖ జిఎం పిసిబి అధికారులు ఈ డి మైన్స్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సిబ్బంది, జి డబ్ల్యూ ,జిల్లా వైద్యాధికా రి ,ఫుడ్ అండ్ సేఫ్టీ, ఎక్సైజ్ శాఖ ,అసిస్టెంట్ ట్రాన్స్పోర్ట్ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి సమన్వయంతో పనిచేసి జిల్లాలో సిఎస్ఆర్ పనులు వేగంగా పూర్తయ్యాలా కృషి చేయాలి అన్నారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత అందరిదిని మంత్రి పేర్కొన్నారు . ఐదు క్లస్టర్ల అధికారులు పరిశ్రమల శాఖ జిఎం పిసిబి అధికారులు ఈ డి మైన్స్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సిబ్బంది, జి డబ్ల్యూ ,జిల్లా వైద్యాధికారి ,ఫుడ్ అండ్ సేఫ్టీ, ఎక్సైజ్ శాఖ ,అసిస్టెంట్ ట్రాన్స్పోర్ట్ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి సమన్వయంతో ఫార్మా పరిశ్రమల్లో తయారీయే డ్రగ్స్ వివరాలు సేకరించాలని ఆదేశించారు . యువత డ్రగ్స్ బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత అందరిదని మంత్రి అన్నారు . మాదకద్రవ్యాల నిర్మూలనకు అన్ని శాఖలకు చెందిన అధికారులు సామాన్యంతో పని చేయాలని సూచించారు ఈ సందర్భంగా సమావేశంలో మాదకద్రవ్యాలు డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై జిల్లా పోలీస్ శాఖ అప్కారి శాఖ అధికారులు మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ , మాధురి , ట్రై నీ కలెక్టర్ మనోజ్ , సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో త్వరలో 500 పడకల ఆసుపత్రికి శంఖుస్థాపన.

- వైద్య వృత్తి పవిత్ర మైనది.
- వైద్య వృత్తి కి న్యాయం చేయాలి .
- వైద్య వృత్తి లో బాధ్యత , జవాబు దారితనం కల్గి ఉండాలి.
- తెలంగాణ లో ప్రతి పౌరునికి నాణ్యత తో కూడిన ఉచిత వైద్యం అందించడం ప్రభుత్వ ధేయం .
- ఆరోగ్య రీత్యా సంగారెడ్డి గుండెకాయ లాంటిది.
- దవాఖానా పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలి .
- ప్రైవేటు దవాఖానా లు మెడికల్ చట్టాలను పాటించాలి
- తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

సంగారెడ్డి ఆగస్టు 08 (డైలీ రిపోర్ట్) : తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గురువారం సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మిక చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఔట్ పేషెంట్ వార్డును మంత్రి పరిశీలించారు . ఆసుపత్రిలో శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని పరిశుభ్రత పాటించాలని ఆసుపత్రి సూపర్డెంట్ కోసం సూచించారు. ఈ సందర్భంగా మెడిసిన్ స్టాక్ రూమ్ లో డయాలసిస్ సెంటర్ ని మంత్రి పరిశీలించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల లో అధ్యాపకులతో మేడికో లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో త్వరలో 500 పడకల ఆసుపత్రి కి శంకుస్థాపన చేసుకుందామన్నారు. వైద్య వృత్తి చాలా పవిత్రమైందని , దానిని బాధ్యత జవాబుదారితనంతో నిర్వర్తించాలన్నారు. రోగులతో సమిష్టిగా కలిసిపోతూ వైద్య వృత్తికి న్యాయం చేయాలని వైద్య విద్యార్థులకు సూచించారు. తెలంగాణలో పేదవానికి, జబ్బు పడ్డ ప్రతి పౌరునికి నాణ్యతతో కూడిన ఉచిత వైద్యం అందించడమే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. సంగారెడ్డి చుట్టుపక్కల నుంచి వచ్చే నియోజకవర్గ ప్రజలకు ఆరోగ్యరీత్యా సంగారెడ్డి గుండెకాయ లాంటిదని అన్నారు. దవాఖానా పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ప్రైవేటు దవాఖానాలు ఇష్టారాజ్యంగా వైద్యం చేయకుండా మెడికల్ చట్టాలను పాటించాలని సూచించారు. జిల్లా హాస్పిటల్ లో అన్ని పరికరాలు యంత్రాలు అందుబాటులో ఉండాలన్నారు. ప్రజలందరూ ప్రభుత్వ దవాఖానా లో వైద్యం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ దవఖానాలో అనుభవం గల వైద్యులు అందుబాటులో ఉంటారని తెలియజేశారు. డయాలసిస్ బెడ్లు పెంచాలని , రోగులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. దవఖాన ఆవరణలో పెండింగ్ లో ఉన్న హాస్టల్ భవనాలను,అసంపూర్తిగా ఉన్న భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ క్రాంతి వల్లూరు , ట్రై నీ కలెక్టర్ మనోజ్ , టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గా రెడ్డి , మునిసిపల్ చైర్మన్ విజయలక్ష్మి , ఆర్ డి ఓ వసంత కుమారి , డి ఏం ఈ డా ' ఎన్ .వాణి, జి జి హెచ్ సూపరింటెండెంట్ డా ' అనిల్ , జి ఏం సి ప్రిన్సిపాల్ డా 'సుధా , డి ఏం %ఉ%హెచ్ ఓ డా ' గాయత్రీ ,టి పి సి సి ప్రెసిడెంట్ జగ్గారెడ్డి , ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విచారణ పేరుతో దళిత మహిళపై పోలీసులు నిరంకుశ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం : బీఎస్పీ



సిద్దిపేట గురువారం 08 (డైలీ రిపోర్ట్) : బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో అంబేద్కర్ సర్కిల్ దగ్గర శాంతియుత నిరసన చేసి అనంతరం సిద్దిపేట కలెక్టరేట్లో ఏవో గారికి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శులు లింగంపల్లి యాదగిరి జక్కుల వెంకన్న జిల్లా అధ్యక్షులు కటికల ఓం ప్రకాష్ మాట్లాడుతూ పలు డిమాండ్లు నెరవేర్చాలని వారు లేనిపక్షంలో దీనిని తీవ్ర రూపం దాల్చితామని వారు హెచ్చరించారు.

డిమాండ్స్: 1) షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో దొంగతనం పేరుతో దళిత మహిళపై అమానుషంగా దాడి చేసిన డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామిరెడ్డిని సర్వీస్ నుండి తొలగించాలి

2) అదే విధంగా ఈ ఘటన కు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నైతిక భాధ్యత వహించాలి
కేవలం సస్పెండ్ చేసి, అటాచ్ చేస్తే భాధిత మహిళకు న్యాయం చేసినట్టు కాదు.

3) భాధితురాలు ఎస్సీ కాబట్టి అతని పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి.

4) మహిళా యొక్క ఆత్మగౌరవం కి భంగం కలిగించి అవమాన పరిచి చిత్రహింస లు పెట్టాడు కాబట్టి
ఆయన పై అట్టెంప్ట్ మర్డర్ కేసు మరియు మహిళా రక్షణ కోసం ఏర్పాటు చేసిన చట్టాల ప్రకారం కేసు నమోదు చేయాలి

5) బాధిత దళిత మహిళకు ప్రభుత్వం వెంటనే 25 లక్షల నష్ట పరిహారం చెల్లించాలి.

6) ఓ పోలీస్ అధికారి భాధిత మహిళను హింసిస్తే మరో పోలీస్ అధికారి ఎంక్వరీ చేయడం వలన పరదర్శకత లోపిస్తుంది కాబట్టి నిస్పాక్షపాతంగా విచారణ జరుగలంటే హై కోర్ట్ సిట్టింగ్ న్యాయమూర్తి చే విచారణ జరుపలి. ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల మల్లేశం ముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇనగందుల శంకర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండనోళ్ళ నరేష్, సిద్దిపేట అసెంబ్లీ అధ్యక్షుడు పుల్లూరు ఉమేశ్, హుస్నాబాద్ అసెంబ్లీ అధ్యక్షుడు వేల్పుల రాజు, గజ్వేల్ కోశాధికారి కనక ప్రసాద్, గజ్జల తిరుపతి, బీవీఎఫ్ నాగరాజు, రాజు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కస్తూర్బా గురుకుల బాలికల విద్యాలయం కాశీపూర్, సంగారెడ్డి నందు అకస్మిక తనిఖీ

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 08(డైలీ రిపోర్ట్) : జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ల ఆదేశాల ప్రకారం గురువారం స్థానిక కస్తూర్బా గురుకుల బాలికల విద్యాలయం కాశీపూర్, నందు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ ఆధ్వర్యంలో న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. న్యాయ అవగాహన సదస్సుకు ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రమేష్ మాట్లాడుతూ కస్తూరిబా గురుకుల బాలికల విద్యాలయం కాశీపూర్, నందు తనిఖీ చేశారు. పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలి అన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారు. న్యాయ వ్యవస్థలో ఎలా ఉండాలో చక్కగా చెప్పారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు అదేవిదంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని హెచ్చరించారు. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి అన్నారు. గృహ హింస, బాల్య వివాహ నిషేధ చట్టం, పోస్కో చట్టం, వరకట్న నిషేధ చట్టాలపై అవగహన కలిగి ఉండాలి అన్నారు. మంచి చదువులు చదివి ఉన్నత ఎదుగుదల ఎదగాలని అన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు.

ఈ సదస్సు నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ బి. రమేష్ గారు, కస్తూరిబా గురుకుల బాలికల విద్యాలయం కాశీపూర్, ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో బరిలో మహిపాల్ యాదవ్

శంకర్పల్లి ఆగస్టు 08:(డైలీ రిపోర్ట్): కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో శంకర్పల్లి మండలం కొండకల్ గ్రామానికి చెందిన మహిపాల్ యాదవ్ చేవెళ్ల అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా పోటీ చేస్తున్నట్లుగా గురువారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... చేవెళ్ల అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఆశీర్వదించి గెలిపిస్తే అందరికి అందుబాటులో ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఎన్నికలు ఈనెల 10న నుండి సెప్టెంబర్ 10 వరకు ఆన్ లైన్ పద్ధతిలో జరుగుతాయన్నారు. ఆన్ లైన్ ప్రక్రియ ద్వారా ఎన్నుకోబడే ఈ అధ్యక్ష పోటీల్లో కార్యకర్తలు అందరూ తనకు మద్దతుగా యువకులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రోత్సహించాలని, ఆన్ లైన్ ద్వారా తనకు ఓటు వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించేలా చూడాలని కోరారు.

కొమ్ముగురి ప్రదీప్ క్రీడా విభాగం

ఆగస్టు 08(డైలీ రిపోర్ట్) : 52 ఏళ్ల తర్వాత బ్యాక్ టు బ్యాక్ ఒలింపిక్ మెడల్స్ గెలిచిన భారత హాకీ జట్టు పారిస్ ఒలింపిక్స్ 2024 లో భారత హాకీ జట్టు స్పెయిన్ ను ఓడించి బ్రాంజ్ మెడల్ గెలుచుకుంది. చివరి వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్ లో కెప్టెన్ హర్మన్ ప్రీత్, శ్రీజేష్ లు కీలక పాత్ర పోషించారు.

52 ఏళ్ల తర్వాత బ్యాక్ టు బ్యాక్ ఒలింపిక్ పతకాలు సాధించింది భారత హాకీ జట్టు. పారిస్ ఒలింపిక్స్ 2024 లో బ్రాంజ్ మెడల్ కోసం జరిగిన ఉత్కంఠ పోరులో స్పెయిన్ ను ఓడించి మెడల్ సాధించింది భారత్.

భారత పురుషుల హాకీ జట్టు అద్భుత ప్రదర్శనతో 2024 పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ కు 4వ కాంస్య పతకం లభించింది. ఈ విజయంలో టీమిండియా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ కీలకపాత్ర పోషించాడు.

హర్మన్ ప్రీత్ సింగ్ వరుసగా పెనాల్టీ కార్నర్‌లలో రెండు గోల్స్ చేశాడు. దీంతో స్పెయిన్ ను భారత్ 2-1 తేడాతో ఓడించింది. ఈ గెలుపుతో ఒలింపిక్స్‌లో భారత్ వరుసగా రెండోసారి కాంస్యం సాధించింది. గతసారి టోక్యో ఒలింపిక్స్‌లో జర్మనీని ఓడించి బ్రాంజ్ మెడల్ గెలుచుకుంది.

1928లో ఆమ్‌స్టర్‌డామ్ క్రీడల్లో భారత హాకీ జట్టు తొలి ఒలింపిక్ పతకాన్ని గెలుచుకుంది. ఐదు మ్యాచ్‌లలో 29 గోల్స్ చేసి బంగారు పతకాన్ని గెలుచుకుంది. భారత హాకీ మాత్రికుడు మాంత్రికుడు ధ్యాన్ చంద్ నెదర్లాండ్స్‌తో జరిగిన ఫైనల్‌లో హ్యాట్రిక్ సహా 14 గోల్స్ చేశాడు.

ఈ గెలుపుతో పారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు నాలుగో పతకం లభించింది. నాలుగింటిలో ఒకటి హాకీ నుంచి, మరో మూడు మెడల్స్ షూటింగ్‌లో వచ్చాయి. మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో మను భాకర్ మూడో స్థానంలో నిలిచింది. అలాగే, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో సరబ్‌జోత్ సింగ్‌తో కలిసి మను భాకర్ కాంస్యం గెలుచుకుంది. దీని తర్వాత పురుషుల 50 మీటర్ల రైఫిల్‌లో స్వప్నిల్ కుసాలే మూడవ స్థానంలో నిలిచి భారత్ కు మరో కాంస్యం అందించాడు.

హాకీ భారతదేశపు జాతీయ క్రీడగా పరిగణించబడుతుంది ఎందుకంటే ఇది పురాతన ఆటలలో ఒకటి. దీనిని 1925లో ఇండియన్ హాకీ ఫెడరేషన్ ఆమోదించింది. భారతీయుల కోసం మొదటి అంతర్జాతీయ హాకీ టూర్ న్యూజిలాండ్‌తో ఆడబడింది, ఇందులో 21 గేమ్‌లు జరిగాయి, అందులో భారత్ 18 గెలిచింది.

మిస్టర్ బచ్చన్ ట్రైలర్ మాస్ అండ్ గ్లామర్ టచ్

మాస్ మహారాజ్ రవితేజ నుంచి బ్లాక్ బస్టర్ హిట్ వచ్చి ఏడాదికి పైగా అయిపొయింది. వాల్తేరు వీరయ్యతో మెగాస్టార్ చిరంజీవితో కలిసి రవితేజ సూపర్ హిట్ అందుకున్నారు. తరువాత వచ్చిన మూడు సినిమాలు ఆశించిన స్థాయిలో ప్రేక్షకాదరణ సొంతం చేసుకోలేదు. అయితే ఈ సారి ఎలా అయిన సక్సెస్ కొట్టాలనే కసితో రవితేజ ఉన్నట్లు కనిపిస్తోంది. హరీష్ శంకర్ దర్శకత్వంలో మిస్టర్ బచ్చన్ సినిమాతో రవితేజ ప్రేక్షకుల ముందుకొస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన సాంగ్స్ సూపర్ హిట్ టాక్ సొంతం చేసుకున్నాయి. మిక్కీ జె మియర్ బెస్ట్ పాటలు ఇచ్చాడనే మాట వినిపిస్తోంది. తాజాగా మూవీ ట్రైలర్ ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ ట్రైలర్ ని హరీష్ శంకర్ తన స్టైల్ ఆఫ్ టేకింగ్ తో ప్యూర్ గా కమర్షియల్ అండ్ యాక్షన్ మిక్స్ చేసి ప్రెజెంట్ చేశాడు. ట్రైలర్ మొదటి ఫ్రేమ్ లోని మాస్ మహారాజ్ రవితేజని పెర్ఫెక్ట్ గా ఎలివేట్ చేశారు. సరిహద్దుని కాపాడేవాడే కాదు సంపదని కాపాడేవాడు కూడా సైనికుడే అంటూ రవితేజ చెప్పే డైలాగ్ తో మిస్టర్ బచ్చన్ క్యారెక్టర్ ఇంట్రడక్షన్ ఇచ్చారు. తరువాత హీరోయిన్ క్యారెక్టర్ ని పరిచయం చేసి ఆమెని రవితేజ లవ్ లో పడేయడానికి ఎలా ప్రయత్నం చేస్తున్నాడు చూపించారు. కాస్తా ఫన్ అండ్ రొమాంటిక్ టచ్ తో ఈ సీక్వెన్స్ హరీష్ ప్రెజెంట్ చేశారు. తరువాత హీరోయిన్ తో మంచి మాస్ డ్యూయెట్ ని చూపించారు. ఓ బిగ్ షాట్ మీద ఇన్ కమ్ ట్యాక్స్ రైడ్ చేయాలని బచ్చన్ కి ఫోన్ రావడంతో ట్రైలర్ ని సీరియస్ టోన్ లోకి తీసుకొని వెళ్లారు. ఇన్ కమ్ ట్యాక్స్ ఆఫీసర్ గా మిస్టర్ బచ్చన్ వరుస రైడ్స్ చేస్తూ ప్రతినాయకుడు అయిన జగపతిబాబుని టచ్ చేస్తాడు. ఇద్దరి మధ్య సీరియస్ యాక్షన్ ఎలివేషన్స్ తో ట్రైలర్ లో విజువల్ ని ప్రెజెంట్ చేశారు. ఇన్ కమ్ ట్యాక్స్ డిపార్ట్మెంట్ అంటే ఇండియన్ ఆర్మీ అంత పవర్ ఫుల్ అని నిరూపిస్తా అనే హీరో చెప్పే డైలాగ్ తో కంటెంట్ ని పవర్ ఫుల్ గా రిప్రజెంట్ చేశారు. ఫైనల్ గా రవితేజ హీరోయిన్ తో ఫోన్ లో మాట్లాడుతూ చాలా మంది భయపడేది సమస్యలకి కాదు. పుకార్లకి, రూమర్లకు. పనిపాట లేని చాలా మంది పకోడీ గాళ్ళు ఇదే పనిమీద ఉంటారు అనే డైలాగ్ తో హరీష్ శంకర్ చాలా మందికి తన స్టైల్ లో పరోక్షంగా ట్రైలర్ తో కౌంటర్ ఇచ్చాడు. ఆగష్టు 15న షోలే మూవీ రిలీజ్ అయ్యింది అని రవితేజ చెప్పే డైలాగ్ తో మూవీ మిస్టర్ బచ్చన్ రిలీజ్ డేట్ ని కూడా ట్రైలర్ లో రవితేజ క్యారెక్టర్ తో చెప్పించాడు.

బాక్సాఫీస్ క్లాష్‌లో గ్లామర్ ఫైట్



ఈ నెలలో రెండు మాస్ కమర్షియల్ యాక్షన్ మూవీస్ ప్రేక్షకుల ముందుకి రాబోతున్నాయి. ఆగష్టు 15న మాస్ మహారాజ్ రవితేజ మిస్టర్ బచ్చన్ తో సత్తా చూపించడానికి రెడీ అయ్యాడు. మరో వైపు ఇస్మార్ట్ శంకర్ తో సక్సెస్ కొట్టిన రామ్ పోతినేని డబుల్ ఇస్మార్ట్ తో డబుల్ సక్సెస్ అందుకోవాలని అనుకుంటున్నారు. ఈ రెండు సినిమాలపైన కూడా యూత్ లో మంచి క్రేజ్ ఉంది. అలాగే ఈ రెండు చిత్రాలని తెరకెక్కించింది కమర్షియల్ డైరెక్టర్స్ గా మంచి పేరున్న పూరి జగన్నాథ్, హరీష్ శంకర్ కావడం విశేషం. ఇందులో మరో విశేషమేంటంటే హీరో క్యారెక్టరైజేషన్స్ పరంగా హరీష్ శంకర్ పైన పూరి జగన్నాథ్ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఇద్దరు ఆర్జీవీ దగ్గర వర్క్ చేసినవారే. ఇందులో మరో ప్రత్యేకత కూడా ఉంది. పూరి జగన్నాథ్ సినిమాలతోనే మాస్ మహారాజ్ రవితేజ స్టార్ హీరోగా టాలీవుడ్ లో ఎస్టాబ్లిష్ అయ్యాడు. అందుకే ఇప్పుడు మిస్టర్ బచ్చన్, డబుల్ ఇస్మార్ట్ సినిమాల మధ్య ఫైట్ ని ప్రేక్షకులు ఆసక్తిగా చూస్తున్నారు. ఈ రెండింటిలో విన్నర్ ఎవరవుతారా అనే క్యూరియాసిటీ ప్రతి ఒక్కరిలో ఉంది. రెండు సినిమాలపైన భారీగానే బిజినెస్ జరిగింది. అలాగే ఎక్స్ పెక్టేషన్స్ కూడా హెవీగానే ఉన్నాయి. ఇదిలా ఉంటే ఈ సినిమాలకి సంబందించి మరో ఇంటరెస్టింగ్ ఫైట్ ని కూడా ప్రేక్షకులు చూడబోతున్నారు. అది డబుల్ ఇస్మార్ట్ హీరోయిన్ కావ్య థాపర్, మిస్టర్ బచ్చన్ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే మధ్య.

భాగ్యశ్రీ బోర్సే మిస్టర్ బచ్చన్ తో హీరోయిన్ గా టాలీవుడ్ లోకి అడుగుపెడుతోంది. మొదటి చిత్రంతోనే గ్లామర్ తో పాటు డాన్స్ పరంగా భాగ్యశ్రీ కుర్రకారు హృదయాలని గెలుచుకుంది. హరీష్ శంకర్ భాగ్యశ్రీ అందాన్ని తెరపై అద్భుతంగా ఆవిష్కరించారు. ఈ సినిమా రిలీజ్ కాకుండానే మరో రెండు ఛాన్స్ లు భాగ్యశ్రీ అందుకుంది. మిస్టర్ బచ్చన్ లో ఆమె పెర్ఫార్మెన్స్ కూడా ఆకట్టుకుంటే నెక్ట్ టాలీవుడ్ స్టార్ హీరోయిన్ గా మారిపోతుందని సినీ విశ్లేషకులు అంటున్నారు. ఇక కావ్యా థాపర్ ఈ మాయ పేరేమిటో సినిమాతో 2018లోనే టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. తరువాత సంతోష్ శోభన్ కి జోడీగా ఏక్ మినీ కథ మూవీతో సక్సెస్ అందుకుంది. రవితేజ ఈగల్, సందీప్ కిషన్ ఊరుపేరు భైరవకోన సినిమాలలో కావ్య థాపర్ నటించింది. ఈ సినిమాలలో ఆమె నటిగా పర్వాలేదనే స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న సక్సెస్ లు అందుకోలేదు. ఇప్పటి వరకు ఎవరు కూడా కావ్య థాపర్ ని గ్లామరస్ గా చూపించే ప్రయత్నం చేయలేదు. పూరి జగన్నాథ్ మాత్రం డబుల్ ఇస్మార్ట్ లో కావ్య థాపర్ ను తెరపై చాలా అందంగా ఆవిష్కరించారు. ఇప్పటికే డబుల్ ఇస్మార్ట్ సాంగ్స్ అండ్ ట్రైలర్ లో హాట్ అండ్ బోల్డ్ షో తో కావ్య థాపర్ అందరిని మెస్మరైజ్ చేసింది. ఈ మూవీ సక్సెస్ అయితే నెక్ట్ టాలీవుడ్ గ్లామర్ క్వీన్ గా కావ్య థాపర్ మారే అవకాశం ఉందనే మాట వినిపిస్తోంది. మరి ఈ ఇద్దరు భామలతో ఎవరు ప్రేక్షకులని ఎట్రాక్ట్ చేసి ఆగష్టు 15 విన్నర్ గా నిలుస్తారనేది వేచి చూడాలి.

తేరే ఇష్క్ మే.. ధనుష్ జోడీగా కృతిసనన్

కథాంశాల ఎంపికలో వైవిధ్యాన్ని ప్రదర్శిస్తున్నది బాలీవుడ్ కథానాయిక కృతిసనన్. యాక్షన్ చిత్రాలతో పాటు లవ్‌స్టోరీస్‌కు ప్రాధాన్యతనిస్తూ కెరీర్‌లో దూసుకుపోతున్నది. తాజాగా ఈ భామ బాలీవుడ్‌లో బంపరాఫర్‌ను సొంతం చేసుకుంది. ధనుష్ కథానాయకుడిగా ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వంలో 'తేరే ఇష్క్ మే' పేరుతో ఓ సినిమా తెరకెక్కనుంది. 'రాంజనా' (2013) తర్వాత వీరిద్దరి కలయికలో రాబోతున్న ఈ సినిమా బాలీవుడ్ ఇండస్ట్రీలో ఆసక్తినిరేకెత్తిస్తున్నది.ఈ సినిమా కోసం కథానాయిక అన్వేషణలో ఉన్న దర్శకుడు ఆనంద్ ఎల్ రాయ్ చివరకు కృతిసనన్‌ను ఖరారు చేశారని సమాచారం. 'రాంజనా' తరహాలోనే హృద్యమైన ప్రేమకథాంశం కావడంతో కృతిసనన్ వెంటనే ఈ సినిమాకు ఓకే చెప్పిందట. అక్టోబర్‌లో సెట్స్‌మీదకు వెళ్లనున్న ఈ చిత్రానికి ఏ.ఆర్.రెహమాన్ సంగీతాన్నందిస్తున్నారు.